www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -86 బుధవారం 25 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

- రైతును రాజు చేయడమే మా లక్ష్యం - వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం - 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ - కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం - సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే - బనకచర్లకు తలూపిందే కెసిఆర్... దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి - రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం



**హైదరాబాద్,జూన్ 24 ప్రజావినికిడి:** రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్‌ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయసులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం

మిగతావి 2లో

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ



**హైదరాబాద్, జూన్ 24 ప్రజావినికిడి:** దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

మిగతావి 2లో



## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

- రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

- 9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ
- సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్
- రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, జూన్ 24 ప్రజావినికిడి:** కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటెనె కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు

మిగతావి 2లో

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు



**హైదరాబాద్, జూన్ 24 ప్రజావినికిడి:** స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు రూ.15,000 చొప్పున ఇస్తామని చెప్పి రూ.12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని, గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం

మిగతావి 2లో

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు



- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష
- పటిష్టంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, జూన్ 24 ప్రజావినికిడి:** చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యంత వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం

మిగతావి 2లో



## వచ్చే నెల 4న హైదరాబాద్‌కు మల్లిఖార్జున ఖర్గే

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..




## సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్




**హైదరాబాద్, జూన్ 24 ప్రజావినికిడి:** భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నం దున వాటిని అధిగమిం చేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపు నిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటు చేసు కోనున్నాయని ఆయన పార్టీ నేతలకు వివరిం చారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల

మిగతావి 2లో



## వచ్చే నెల 4న హైదరాబాద్‌కు మల్లిఖార్జున ఖర్గే

**హైదరాబాద్, జూన్ 24 ప్రజావినికిడి:** ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వచ్చే నెల 4న హైదరాబాద్‌కు రానున్నారు. మంగళవారం జరిగిన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే సభలో ఖర్గే పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ నూతన కార్యవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. నూతన కార్యవర్గంతో కూడా ఖర్గే సమావేశమవుతారని ఆయన తెలిపారు.

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..



**న్యూఢిల్లీ, జూన్ 24 ప్రజావినికిడి:** పాస్‌పోర్ట్ దరఖాస్తు దారుల ధృవీకరణలో ఆధునిక సాంకేతికత వినియోగానికి గుర్తింపుగా, తెలంగాణ పోలీసులకి జాతీయ స్థాయి ప్రశంస లభించింది. ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి, న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో రాష్ట్ర పక్షాన ఈ అవార్డును స్వీకరించారు. అవార్డును కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా ప్రదానం చేశారు. తెలంగాణ పోలీసుల రూపొందించిన "వెరిఫాస్ట్" యాప్ దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ వేదికగా గుర్తింపు పొందింది. కేంద్ర విదేశాంగ శాఖ విడుదల చేసిన తాజా జాతీయ గణాంకాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా పాస్‌పోర్ట్ ధృవీకరణ పూర్తి చేసే రాష్ట్రంగా నిలిచింది. చాలా కేసులను కేవలం మూడు నుంచి పది దినాల్లోనే పూర్తి చేస్తోంది.డీజీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, "పాస్‌పోర్ట్ ధృవీకరణలో తెలంగాణ ఒక 'గోల్డ్ స్టాండర్డ్' స్థాయిని ఏర్పరిచింది. పౌరసేవల అనుభవాన్ని మరింత మెరుగుపరిచే దిశగా మేము నిరంతరం నూతన ఆవిష్కరణలపై పని చేస్తున్నాము," అని తెలిపారు.

## సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికే సముచిత స్థానం లభిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. "మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలి. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీల్లోని నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిందే. పనితీరు కనబరిస్తేనే పదవులు దక్కుతాయి. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే పదవులు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ప్రాధాన్యత ఉంటుంది" అని రేవంత్ రెడ్డి అన్నారు.నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని పార్టీ నాయకులు ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. అవసరమైతే తాను కూడా గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య పూర్తి సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

## కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

**హైదరాబాద్, జూన్ 24 ప్రజావినికిడి:** క్వారీ యజమానిని బెదిరిం చిన కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళ వారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్ల అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

● రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ




**న్యూఢిల్లీ, జూన్ 24 ప్రజావినికిడి:** గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ పక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గిడ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)



లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసిపోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తు న్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను మోసం చేయడమే అని పేర్కొన్నారు. చెప్పింది కొండంత, చేసింది గోరంత అని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు.. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావు అని సిఎం రేవంత్ రెడ్డిని అడిగారు.రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా%ొ%కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా..రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా..రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా..అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా..1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా%ొ%ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా..పంట బీమా అని చెప్పి ఉసురుమనిపించినందుకా%ొ%దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా..లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకా%ొ%ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వనందుకా..ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరపనందుకా..జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా.. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అటకెక్కించినందుకా%ొ%మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా.. అంటూ సిఎం రేవంత్‌రెడ్డికి ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రైతుల బతుకులు సంక్షోభంలో కూరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఆందోళన లేకుండా ఉన్న రైతన్న నేడు ప్రభుత్వ పథకాలు అందక పంట పొలాల్లోనే కుప్ప కూలుతున్నారని వాపోయారు. బిఆర్ఎస్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం అయితే, కాంగ్రెస్‌ది రైతు సంక్షోభ ప్రభుత్వం అని పేర్కొన్నారు

# తనపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

## : పీర్జాదిగూడ మాజీ కార్పోరేటర్ కేతావత్ సుభాష్ నాయక్..

**ప్రజావినికిడి,(మేడిపల్లి):**
తనపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు , పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పోరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ అన్నారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని తన కార్యాలయంలో మాజీ కార్పోరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ,గత ఇరవై ఆరు సంవత్సరాలుగా మేడిపల్లి లో నివాసం ఉంటూ ప్రజల ఆదరాభిమానాలతో తాను,తన భార్య రాజకీయ రంగంలో ఉన్నామని అన్నారు. మేడిపల్లి లో గత ప్రభుత్వం నిర్వహించిన శతాబ్ది ఉత్సవాలలో ప్రభుత్వం లబ్దిదారులకు ఇంటి పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు.కాగా అందులో అయిదుగురు



లబ్దిదారులు తమకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను అమ్ముకున్నారని తనకు తెలిసిందన్నారు.కాగా ఇట్టి విషయంపై ఇరు వర్గాలను తాను కూర్చోబెట్టి మాట్లాడటం జరిగిందనీ,ఇళ్ల పట్టాలను వెనక్కి తీసుకోవడంలో కార్పోరేటర్ కీలకపాత్ర వహించారని కొందరు తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు . ఒక ప్రజాప్రతినిధి పై ఇష్టానుసారంగా సోషల్ మీడియా గ్రూపులలో,పేపర్ లలో మహిళా నాయకురాలు,ఆమె కుటుంబ సభ్యులు నోరు పారేసుకోవడం వల్లనే అధిష్టానం ఆగ్రహంతో సదరు మహిళా నాయకురాలి పదవి ఊడిపోయిందని అన్నారు.తనపై ఆరోపణలు చేసేటప్పుడు సరైన విధంగా సమాచారం తెలుసుకుని మాట్లాడాలని లేని పక్షంలో తాను తీసుకొనే లీగల్ యాక్షన్ కు సిద్దంగా వుండాలని మాజీ కార్పోరేటర్ సుభాష్ నాయక్ హెచ్చరించారు.

### భార్య మరణం తట్టుకోలేక

# భర్త ఆత్మహత్య...

**ప్రజావినికిడి, (మొయినాబాద్): జూన్ 24,**
భార్య అనారోగ్యంతో మరణించగా భర్త తట్టుకోలేక పురుగుల మందు తాగి రెండు రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామ నివాసి అయిన సాలె యాదయ్య తన చిన్న కుమారుడు అయిన సాలె రమేష్ వయసు (35) చని పోయాడని పిర్యాదు చేయడం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో జరిగింది. పిర్యాదు దారుడు సాలె యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.4 రోజుల క్రితం తన చిన్న కోడలు అనారోగ్య సమస్యలతో మరణించింది.దీని కారణంగా అతని చిన్న కుమారుడు అయిన సాలె రమేష్ మనస్థాపానికి గురయ్యాడు ఆదివారం ఉదయం 8:30 నిమిషాలకు పిర్యాదు దారుడు ఇంటి బయట కూర్చుని ఉండగ అతని చిన్న కుమారుడు స్నానం ముగించుకుని దుస్తులు ధరించడానికి ఇంటి లోపలికి వెళ్లి తిరిగి బయటకు రాలేదు.పిర్యాదు దారుడు ఇంట్లోకి వెళ్లి చూసే సరికి అతని కుమారుడు అపస్మారక స్థితిలో పడి ఉండి. నోటి నుండి నురగలు వస్తున్నట్లు వారు చూసారు అతని పక్కన నీటి సీసాలో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందు తగినట్లు గుర్తించి వెంటనే అతన్ని సమీపంలో ఉన్న భాస్కర హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ జూన్ 24 న మంగళవారం ఉదయం 5:50 నిమిషాలకు మరణించాడు. మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి పిర్యాదు చేపట్టారు.

### రైతును రాజు చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..



**ప్రజావినికిడి, (మొయినాబాద్)బీ జూన్ 24,**
రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ. పామెన భీం భరత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు భరోసా నిధుల జమా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలబిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వమని చెప్పారు.రైతు కళ్లలో ఆనందం నింపడానికే మేము పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి.గౌరీ సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మానయ్య,వైస్ ప్రెసిడెంట్,రవీందర్ రెడ్డి,ఎంపిటిసి లు కేబుల్ రాజు, యాదయ్య,గణేష్, విట్టల్ యాదవ్. కరుణాకర్,నర్సింగ్ రావు,డైరెక్టర్ బాల కృష్ణా రెడ్డి,మత్స్య కారుల సంఘం అధ్యక్షులు బిక్షపతి,మైనార్టీ సెల్ నాయకులు రియాజ్,ఇమ్రాన్, సంజీవ రెడ్డి,కృష్ణా రెడ్డి,రత్నం,బిక్షపతి యాదవ్,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన

# మాజీ వార్డు సభ్యులు కే వీర చారి..




**ప్రజావినికిడి, (శంషాబాద్): జూన్ 24,**
శంషాబాద్ మండల కేంద్రం సుల్తాన్ పల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు కే వీర చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల 1 తరగతి నుండి 5 తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిళు ,పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ



వార్డ్ సభ్యులు ఎం.కృష్ణ ,స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ దేవేందర్, పి మహేష్ గౌడ్,ఇక్బాల్, శ్రీకాంత్ యాదవ్, ఎం.శ్రీను , బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాలమూరు ఎంపీగా అభివృద్ధి పథంలో

# డీకే అరుణమ్మ, అందేబాబయ్య

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**పాలమూరు ఎంపీగా సంవత్సరంకాలం పూర్తిచేసుకుని 562 కోట్లతో పార్లమెంటును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సందర్బంగా పాలమూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ డీకే అరుణమ్మని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్యతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర 6నాయకులు వంశీకృష్ణ, గిరిజన మోర్చా నాయకులు వినోద్ నాయక్...

# లంచం ఇవ్వు

# ఇంటి నెంబర్ ఇస్తా..

### అన్నీ ఉన్న ఇంటి నెంబర్ తీసుకోవాలంటే చేతులుతడవల్సిందే..

### నాగారం మున్సిపాలిటీలో లంచాలు ఇస్తేనే చేస్తామంటున్న అధికారులు..

### మున్సిపాలిటీ కార్యాలయంలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్న ఉన్నతాధికారల మౌనం.. ఎందుకు..?






**ప్రజావినికిడి,(నాగారం):** ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేనిదే ఒక్క పని కూడా కావడం లేదు అన్ని కరెక్ట్ గా ఉన్న లంచం ఇస్తేనే చేస్తాం లేకుంటే చెయ్యం అంటూ అధికారులు తెగేసి చెబుతున్నారు. నాగారం మునిసిపల్ పరిధిలో ఇంటి నెంబర్ తీసుకోవాలంటే సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తు లంచం ఇస్తేనే ఇంటి నెంబర్ ఇస్తా అంటున్న మేనేజర్ సురేష్ రెడ్డి అవినీతిపై ప్రజలు బాటంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్స్ పెద్ద తలనొప్పిగా మారిన వైనం,ఇల్లు కట్టు కోవడం ఈ రోజుల్లో ఇలాంటి అధికారులతో పెద్ద తలనొప్పిగా మారింది అన్ని పత్రాలు సమర్పించిన ఏదో ఒక సాకుతో సామాన్య ప్రజలను బిల్ కలెక్టర్స్, మేనేజర్ సురేష్ రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజల నుండి కావలసిన డబ్బులు దండుకుందామని, ప్రభుత్వంకు కట్టవలసిన డబ్బులు కాకుండ డబ్బులు ఇస్తేనే ఇంటి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెగేసి చెబుతున్న అధికారులు అని ఇంటి యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పెద్దలు ఎన్ని ఆదేశాలు ఇచ్చిన అధికారులు పనితీరులో ఎలాంటి మార్పులు రావడం లేదని రెండు నెలల క్రితం ఇదే ఆఫీస్ లో ఏ సి బి అధికారులు దాడులు చేసి నాగారం మునిసిపల్ లో ఇంజనీరింగ్ విభాగంలో ముగ్గురు అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులలో మార్పులు,ఎలాంటి భయం లేకుండా విచ్చలవిడిగా లంచాలు ఇవ్వండి అంటూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బదులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు ఇవ్వాలన్న రోజులు గడిపిస్తూ ఆలస్యం చేస్తూ ప్రభుత్వంకు రావలసిన ఆదాయం రాకుండా రోజులు గడుపుతున్నారని ఉన్నతాధికారులు అందించి ఇలా లంచాల కోసమే ఉద్యోగాలు చేసే అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని లేదా ఏసీబీ అధికారులు దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు జమ

### 'రైతు భరోసా'పై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంతృప్తి

### రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం విజయోత్సవాలపై ఆనందం రైతుల పక్షం కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రాష్ట్రవ్యాప్తంగా నేడు రైతు భరోసా విజయోత్సవాలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని రైతుల కళ్ళలో ఆనందాన్ని చూడడం ఎంతో భాగ్యం అని - రైతు సంక్షేమంలో రాజీ పడకుండా రైతు భరోసా నిధుల జమ - గతంలో ఎన్నడూ లేని విధంగా 9 రోజుల్లో రూ.9 కోట్లు అన్నదాతల ఖాతాల్లోకి వచ్చాయని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం అమలు తీరుపై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రైతుభరోసా నిధుల జమ ఎంతో ఆనందాన్ని నింపిందని అన్నారు. ఈ నెల 16న ఖరీఫ్ సీజన్‌లో 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు, కోటీ 49 లక్షల 35 వేల ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన రైతు భరోసా నిధుల జమ ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తామని ప్రకటించారనీ సోమవారం వరకు 15 ఎకరాలలోపు భూములకు సంబంధించి 67 లక్షల వెయ్యి మంది రైతులకు రూ.8 వేల 284 కోట్ల రూపాయలు జమ చేసినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.9 రోజులలో రూ.9వేలకోట్లు ఇచ్చిన



ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ప్రశంసించారు. రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 2 ఎకరాల వరకు రూ.2 వేల 349 కోట్లు,రెండో రోజు 3 ఎకరాల వరకు రూ.3 వేల 901 కోట్లు, మూడో రోజు 4 ఎకరాల వరకు రూ.5 వేల 215 కోట్లు, నాలుగో రోజు 5 ఎకరాల వరకు రూ.6 వేల 404 కోట్లు, ఐదో రోజు 7 ఎకరాల వరకు రూ.7 వేల 310 కోట్లు, ఆరో రోజు 9 ఎకరాల వరకు రూ.7 వేల 770 కోట్లు, ఏడో రోజు 15 ఎకరాల వరకు రూ.8 వేల 284 కోట్లు విడుదల చేశామని ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు.మిగిలిన సుమారు రూ.400 కోట్లు ఇవాళ రైతుల ఖాతాల్లో జమ అయిపోయాయని సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి తొమ్మిది రోజుల్లో 70 లక్షల మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ, రైతు సంక్షేమంలో రాజీ పడకుండా వానాకాలం రైతుభరోసా పథకాన్ని పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రివర్గంకు షాద్ నగర్ నియోజకవర్గ రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. నేటితో వానాకాలం రైతు భరోసా డబ్బుల పంపిణీ పూర్తి కానున్నందున, ప్రారంభోత్సవం తరహాలోనే ముగింపును కూడా ఘనంగా జరుపుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవాలు చేయడం అదేవిధంగా నియోజకవర్గం లో కూడా పెద్ద ఎత్తున ఈ సంబరాలు జరగడం సంతృప్తినిచాయని ఈ సందర్భంగా ఆయన మంగళవారం పేర్కొన్నారు.

# నాలుగు రోడ్ల కూడలి లాల్ పహాడ్, పోలీస్ స్టేషన్ ఇక్కడ నిర్మించడం ఉత్తమం.

**తెలంగాణ కర్ణాటక హైవే,హైవే పై పోలీస్ స్టేషన్ నిర్మించడం మంచిది.**
**వనంపల్లి లాల్పహాడ్ ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు నవీన్ మాల.**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గత కొద్ది రోజులుగా చౌదరిగుడా మండలంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మించాలని అనుకుంటున్నారు. కానీ మండల గ్రామ పంచాయతీ రెవెన్యూ కన్నా అత్యధిక రెవెన్యూ కలిగిన గ్రామపంచాయతీ వనంపల్లి గ్రామ పంచాయతీ, గ్రామపంచాయతీలో గల లాల్పహాడ్ హైవేపై ఉండడం అదృష్టం, హైవే మీద చూసినట్లయితే ఇంటర్నేషనల్ బ్రిటానియా ఇండస్ట్రీ కంపెనీ, శ్రీనివాస కాటన్ మిల్, సూపర్ కాటన్ జిన్నింగ్ మిల్, 9 వెంచర్లు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇలాంటివి మరెన్నో చెప్పుకోదగ్గ



కంపెనీలు కూడా ఇక్కడే ఉన్నాయి. రోజు కొన్ని వేల మంది ప్రయాణించే మార్గం అని కూడా చెప్పవచ్చు. ఇక్కడ కొన్ని వందల మంది నివసిస్తారు. అత్యధిక ఇతర రాష్ట్రాల ప్రజలు నివసించే ఏకైక స్థలం ఏదైనా ఉంది అంటే చౌదరిగుడ మండలంలలో లాల్పహడే అని చెప్తారు. హైవే పైన కొన్ని వందల మంది తిరుగుతూ ఉంటారు, పోలీస్ స్టేషన్ ఇక్కడ ఉండడంవల్ల ఎలాంటి ఇబ్బందులు జరిగినా తక్షణమే స్పందించడానికి వీలుగా ఉంటుంది. కావున అధికారులు దయచేసి ఆలోచించి పోలీస్ స్టేషన్ నిర్మాణం లాల్పహాడ్ లోనే నిర్మిస్తారని వనంపల్లి లాల్పహాడ్ చత్రపతి యూత్ అధ్యక్షులు నవీన్ మాల కోరారు.

# వ్యవసాయాన్ని పండగ చేశాం..

**కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి.. అల్వాల్ రైతు వేదిక వద్ద రైతుల సంబరాలు**
**సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ తదితరుల చిత్రపటాలకు పాలాభిషేకం..**
**గత ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్..**





**ప్రజావినికిడి, (కేశంపేట్):** తొమ్మిదిరోజుల్లో 9వేల కోట్లు రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేశాం. 1600రైతు వేదికల వద్ద 71లక్షల మంది రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. వ్యవసాయం దండగ అనే పరిస్థితుల నుంచి పండగ చేశాం..
అని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల్ రైతువేదిక వద్ద వానకాలం పంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా కింద ఇచ్చిన నిధులకు సంబంధించి రైతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మండల పార్టీ అధ్యక్షులు వీరేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, మా మొదటి ప్రాధాన్యం రైతులు,మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు,విద్యార్థులు అని పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు 2లక్షల్లోపు రైతు రుణ మాఫీ చేస్తాం అని చెప్పాం. చెప్పినట్లే 25లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశాం అన్నారు. గత ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి అని చెప్పారనీ మేం వరి కొనుగోలు చేస్తాం అని చెప్పాం అన్నారు. పండించిన ప్రతి గింజను కొనుగోలు చేశామని సన్న వరి ధాన్యం రూ. 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేశాం అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ, కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యాన్సర్ బారిన పడేశారనీ శకుని మామకు శనీశ్వర అల్లుడు దొరికిండనీ జనాలు అనుకుంటున్నారని ఘాటు విమర్శలు చేశారు. రూ. 8లక్షల కోట్ల అప్పుల రాష్ట్రాన్ని మాకు ఇచ్చారనీ భూములు అమ్ముకుని జేబులు నింపుకున్నారనీ హరీష్‌రావుకు మొయినాబాద్‌లో, కేటీఆర్‌కు జన్వాడలో, కేసీఆర్‌కు గజ్వేల్‌లో ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది అని రాష్ట్ర ప్రజలు రైతులు ప్రశ్నిస్తున్నారని, కేసీఆర్ కుటుంబ సభ్యులు శ్రీమంతులు ఎలా అయ్యారు..? రాష్ట్రం ఎందుకు దివాళా తీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపిస్తామన్నారు. కేసీఆర్ పదేళ్లలో మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పండి. మేం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? కేసీఆర్ కాళేశ్వరం పేరిట మీరు లక్ష కోట్లు దోచుకున్నారు. మేం రైతుల కోసం లక్ష 40వేల కోట్లు ఖర్చు చేశాం' అని పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని శిరీష,సురేష్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆనంద్ అనసూయ గోపాల్ సుదర్శన్ రూపా నాయక్ కిషన్ నాయక్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్షకు పైగా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

**చురుకుగా సాగుతున్న నిర్మాణ పనులు -ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం**
**రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షల ఇండ్లు మంజూరు చేయగా ఇందులో 2.37 లక్షల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మంగళవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసి) మినహా రాష్ట్రంలోని 95 నియోజకవర్గాలకుగాను 88 నియోజకవర్గాలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తయిందని, వర్షాకాలం సీజన్ ను దృష్టిలో పెట్టుకొని గ్రౌండింగైన ఇండ్లను వీలైనంత త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకునేలా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల మంజూరు. గ్రౌండింగ్ లో



సూర్యాపేట,పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్,సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగు పడాలని,తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.
ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక్కో ఇంటి కోసం 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందని ఈ ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడుతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నామని తెలిపారు. బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు,స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు,మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామని తెలిపారు.
ఇంటి స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2%దీఎఖ% ఇండ్లను కేటాయించాలని, అలాగే మొండి గోడలతో ఉన్న 2%దీఎఖ% ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ప్రధానంగా 2%దీఎఖ% అసంపూర్తిగా ఉన్న జీహెచ్ఎంసి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.

# మహిళా శక్తి కి నిదర్శనం..

**ఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కుల జలజ..**
**కమ్మదనం గ్రామంలో బీసీ సేన మహిళ కమిటీ ఎన్నిక..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): నియోజకవర్గంలో రోజు రోజుకి మహావృక్షంలో ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతూ ఉన్న మహిళల బీసీ సేన శక్తి రెట్టింపు అవుతున్న సమయం ఇది. సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలి బిసి అంటే వెనుకబడిన తరగతుల వాళ్ళు కాదు అన్నింటిలో మీకు



వెనకాల మేమున్నాము మేము లేనిదే మీరు లేరు అని ప్రతి ఒక్క మహిళలో చైతన్యం తీసుకొని వస్తున్నా మన ఫరూక్ నగర్ మండలం అధ్యక్షురాలు జక్కుల జలజ తెలిపారు. ప్రతి ఒక్క గ్రామం కూడా అభివృద్ధి కావాలని. స్త్రీలే కాదు పురుషులు కూడా మేము ఒక మహా యుద్ధభేరిగా తరలి మీకు తోడుగా నిలబడతామని కమ్మదనం గ్రామస్తులు తెలియజేశారు.
ముఖ్య అతిథులు జిల్లేడు చౌదరిగుడా మండలం మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్,షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, ఫరూక్ నగర్ మండలం మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్. గ్రామ కమిటీ సభ్యులు, అధ్యక్షురాలు. పిచ్చకుంట్ల శోభ, ఉపాధ్యక్షురాలు ధూండ్లపల్లి లక్ష్మమ్మ ప్రధాన కార్యదర్శి గుండ్రాతి లావణ్య, కార్యదర్శి గడ్డమీది లావణ్య సహాయక కార్యదర్శి దేవగిరి విజయం ని గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# బతుకమ్మ కుంటని అభివృద్ధి చేస్తే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకుడు..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్) :**
బతుకమ్మ కుంటని అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి పదే పదే అడ్డుకోవడం ఏమిటని సీపీఎం గ్రేటర్ కన్వీనర్ మహేందర్ ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖ నుండి హైడ్రా కమిషనర్ రంగనాథ్ విచ్చేసి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి చూపిన ధ్రువ పత్రాలు బేఖాతరని, హై కోర్టు తీర్పు కూడా చెల్లదని తేల్చి చెప్పారని గుర్తు చేశారు. అంతేకాకుండా సదరు బతుకమ్మ కుంట స్థలం వద్ద వెళ్లి కాంట్రాక్టర్ ను బెదిరించడం తగదని హెచ్చరించారు. ఏమైనా సమాధానం చెప్పుకోవాల్సి వస్తే రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రా కమిషనర్ రంగనాథన్ కు విన్నవించుకోవాలని హితవు పలికారు. అభివృద్ధి పనులపై ఆటంకం కలిగిస్తే రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బి. సుబ్బారావు,మల్లేష్. శివ. శ్రీహరి. తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీఓ మహిళా ఉపాధ్యక్షులుగా బిట్ల సుజాత..



**ప్రజావినికిడి, (నాంపల్లి):** హైదరాబాద్ నాంపల్లి టీఎన్జీఓ రాష్ట్ర కార్యాలయంలో మహిళా విభాగంలో జాయింట్ సెక్రటరీగా పనిచేసిన బిట్ల సుజాతకు ప్రమోషన్‌గా హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకొని రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా కోశాధికారి బాల్‌రాజ్, అసోసియేట్ అధ్యక్షుడు రాజ్ కుమార్,జాయింట్ సెక్రటరీలు గీతా సింగ్, ఖాలేద్ అహ్మద్,ఈసీ మెంబర్ ముఖీంకురేషీ, హైదరాబాద్ జిల్లా మాజీ సభ్యుడు జనకీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా భారీగా మున్సిపల్ కమిషనర్‌ల బదిలీ

**129 మంది గ్రేడ్ 1 గ్రేడ్ 2, గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్‌లను**
**ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఎంఏయూడి సెక్రటరీ టికె శ్రీదేవి ఉత్తర్వులు**

హైదరాబాద్: **జూన్ 24 ప్రజావినికిడి:** రాష్ట్రవ్యాప్తంగా భారీగా మున్సిపల్ కమిషనర్‌లను బదిలీ చేస్తూ ఆ శాఖ ఎంఏయూడి సెక్రటరీ టికె శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 129 మంది గ్రేడ్ 1 గ్రేడ్ 2, గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్‌లకు పదోన్నతులు కల్పించడంతో పాటు వారికి వివిధ జిల్లాలో పోస్టింగ్‌లను కల్పించారు. దీనికి సంబంధించి ఐదు జిఓలను ఎంఏయూడి సెక్రటరీ టికె శ్రీదేవి జారీ చేశారు. జిఓ 302లో 11 మంది గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌లను, జిఓ 301లో 12 మంది గ్రేడ్ 1 మున్సిపల్ కమిషనర్‌లను, జిఓ 300 కింద గ్రేడ్ 2 మున్సిపల్ కమిషనర్‌లను 39 మందిని, 298 జిఓ కింద 11 మంది మున్సిపల్ కమిషనర్‌లను, 299 జిఓ కింద గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్‌లను 56 మందిని ప్రభుత్వం బదిలీ చేసింది. దీనికి సంబంధించిన ఆ శాఖ ఎంఏయూడి సెక్రటరీ టికె శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

# పహల్గామ్ దాడిపై కొనసాగుతున్న ఎన్ఐ దర్యాప్తు

### ఉగ్రవాదుల ప్రవేశంపై కూపీ లాగుతున్న పోలీసులు



న్యూఢిల్లీ,**జూన్ 24 ప్రజావినికిడి:** పహల్గామ్ ఉగ్ర దాడిపై కేంద్ర సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించింది. తాజాగా ఉగ్రవాదులు భారత్‌లోకి ఎలా ప్రవేశించారన్న దానిపై దర్యాప్తు చేపట్టగా అధికారులకు కీలక సమాచారం లభించింది. బాట్కోట్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించారు. వీరిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించినట్లుగా ఒప్పుకున్నారు. ఇక పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత.. ముగ్గురు ఉగ్రవాదులకు హిల్ పార్క్‌లోని ఒక గుడిసెలో ఉన్నట్లుగా తేలింది. ఈ ఉగ్రవాదులకు స్థానికులైన పర్వైజ్, బషీర్ ఆహారం, ఇతర వసతులు కల్పించినట్లుగా తేలింది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ చేరవేసినట్లుగా గుర్తించారు. ఇక ముగ్గురు ఉగ్రవాదులు.. పాకిస్థాన్‌లోని అబోటాబాద్ నుంచి ముజఫరాబాద్ మీదుగా పూంజ్-రాజౌరికి చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. సరిహద్దు కారిడార్ ద్వారా భారత్‌లోకి ప్రవేశించి ఉంటారని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇక నిఘా వర్గాల దర్యాప్తు మేరకు.. ముగ్గురు ఉగ్రవాదులు కూడా అధిక శిక్షణ పొందినవారుగా కనిపెట్టారు. శిక్షణలో అధునాతన పోరాట పటిమలు కలిగిన వారిగా తేల్చారు. అంతేకాకుండా రహస్య కదలికలు, మనుగడ వ్యూహాలు కలిగి ఉన్నట్లుగా తేలింది. పహల్గామ్‌కు ముందు జమ్మూకాశ్మీర్‌లోని స్పిన్నర్ ప్రాంతంలో జరిగిన దాడులతో పాటు పలు దాడుల్లో ఈ ముగ్గురు ఉగ్రవాదులు పాల్గొని ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉగ్రవాదుల కదలికలు గురించి డిజిటల్ పాదముద్రలు, కమ్యూనికేషన్ మార్గాలను దర్యాప్తు సంస్థ విశ్లేషిస్తోంది. ప్రత్యేక కమ్యూనికేషన్ ఉపయోగించడం వల్ల ట్రాకింగ్ కష్టతరంగా మారింది. ప్రధానంగా స్థానికుల మద్దతుతోనే ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లుగా గుర్తించారు. ప్రస్తుతం స్థానికులు ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాదులు చెలరేగిపోయారు. 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. స్త్రీలను, పిల్లలను వదిలిపెట్టి భర్తలను చంపేశారు. పదుల కొద్దీ గాయపడ్డారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొత్తానికి పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడంతో భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.

# రియల్ మోసంలో వైకాపా నేత తనయుడు

### ఒంగోలులో ఎపి ఇన్‌ఫ్రాకాన్ నేత విజయ్ అరెస్ట్

### గాలింపుతో పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

ఒంగోలు, **జూన్ 24 ప్రజావినికిడి:** రియల్ ఎస్టేట్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన విజయవాడ వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు కుమారుడు లక్ష్మీ విజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్కీంల పేరుతో విజయ్ చీటింగ్‌కు పాల్పడ్డాడు ఏపీ ఇన్ ఫ్రాన్ పేరుతో 22 రకాల ప్రాజెక్టుల పేర్లు చెప్పి కోట్ల రూపాయలు వరకు ప్రజల నుంచి వసూలు చేశాడు. అయితే పెట్టుబడి పెట్టిన వారికి ప్లాట్లు ఇవ్వకుండా మోసానికి పాల్పడ్డాడు. కాలం గడుస్తున్నప్పటికీ తమకు ప్లాట్లు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎట్టకేలకు ఒంగోలులో లక్ష్మీ విజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.
ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దాదాపు 200 మంది బాధితులను లక్ష్మీ విజయ్ కుమార్ మోసం చేసినట్లు తెలుస్తోంది. వెయ్యి కోట్లు టర్నోవర్ ఉన్న పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ అంటూ జోరుగా ప్రచారం చేశాడు. ఎత్తైన భవనాలు, ఆకర్షణీయ వెంచర్లను చూపి ప్రజలను ఆకర్షించే ప్రకటనలు చేశాడు. పథకాల పేరుతో దగా చేసిన వైనం బయటపడింది. అమ్మకాలు అద్భుతంగా ఉన్నాయంటూ మోసం చేసి ప్రజల నుంచి కోట్లలో వసూలు చేశాడు. విజయ్ కుమార్‌ను నమ్మి అద్భుతమైన ప్లాట్లు సొంతమవుతాయని భావించిన బాధితులు తమ దగ్గర ఉన్నదంతా పెట్టుబడిగా పెట్టేశారు. అయితే ఎన్ని రోజులైనా విజయ్ కుమార్ ప్లాట్లు ఇవ్వకపోవడంతో అతడిని నిలదీశారు. అడిగిన వారిని వాట్సప్ గ్రూపుల్లో తొలగించి, కార్యాలయానికి రాకుండా ఆంక్షలు విధించాడు విజయ్. స్కీమ్-1లో రూ.2 నెలవారి వడ్డీ, స్కీమ్-3లో రూ.3 వడ్డీ మూడు నెలలకు ఒకసారి చెల్లింపులు అంటూ చేతులెత్తేశాడు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ప్రభుత్వం కూడా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి లక్ష్మీ విజయ్‌ను అరెస్ట్ చేసేందుకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే కేసు నమోదు అవడంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ చివరకు ఒంగోలులో విజయ్ కుమార్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక

## ప్రియుడితో కలసి తల్లిని లేపేసిన టెన్త్ విద్యార్థిని

### మృతురాలు వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలుగా గుర్తింపు





హైదరాబాద్, **జూన్ 24 ప్రజావినికిడి:**
హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ దారుణ ఘటనపై నిందితురాలు తేజ శ్రీ చెల్లి ప్రియచెప్పిన వివరాల మేరకు ..ట్యూషన్ నుంచి వస్తున్న నన్ను మా అక్క గల్లీ లోనే ఆపిందని, అమ్మ ఒక ఐటమ్‌ను తీసుకుని రమ్మంది. పదా వెళ్దాం అని తీసుకెళ్లిందని తెలిపింది. 20 నిమిషాల తర్వాత అక్కా నేను ఇంటికి చేరుకున్నామని, అప్పటికే కిచెన్ లో అమ్మ స్పృహ లేకుండా పడి ఉందని పేర్కొంది. అమ్మను నేను చూసుకుంటా.. నువ్వు బయటకు వెళ్ళి మీ ఫ్రెండ్ ఎవరినైనా తీసుకుని రా.. గల్లీలో ఆంటీ వాళ్లకు ఎవరికీ చెప్పకు అని చెప్పిందని వెల్లడించింది. అంతేకాకుండా.. మా అమ్మ ఇంకా చనిపోలేదు అని తెలుసుకున్న అక్క.. మళ్ళీ శివకి కాల్ చేసిందని, అమ్మ ఇంకా చనిపోలేదు. కాళ్లు చేతులు ఆడిస్తోంది అని చెప్పింది. మళ్ళీ శివ, యశ్వంత్ వచ్చారు. సుత్తితో అమ్మ తలపై కొట్టారు.. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్ళిపోయారు.. నేను అప్పుడే వచ్చాను. చూసే సరికి అమ్మ రక్తపుమడుగులో పడి ఉంది.. వెళ్ళి చేతులు రుద్దాను.. లేపే ప్రయత్నం చేశాను. కానీ అక్క మాత్రం దగ్గరికి కూడా రాలేదు. అమ్మ చనిపోయింది లేపి వేస్ట్ అన్నదని ప్రియ వెల్లడించింది.

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

### విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే - కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ



పుణె,**జూన్ 24 ప్రజావినికిడి:**
అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.

# జగన్ పై మారుతున్న కాంగ్రెస్ లెక్కలు ..!

### జగన్ తో పెట్టుకోవడం వలన నాటి నుంచి ఏపీలో కాంగ్రెస్ తిరిగి కోలుకోలేదు.

**అమరావతి జూన్ 24 ప్రజావినికిడి:**
ఏపీ రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. జగన్ లక్ష్యంగా ఏపీ రాజకీయం నడుస్తోంది. ఏడాది పాలన పూర్తి చేసుకున్న మూడు పార్టీల కూటమి 2029 ఎన్నికల దిశగా రాజకీయ వ్యూహాలను అమలు చేస్తోంది. ఇటు జగన్ సైతం కూటమి పైన పోరుబాటకు సిద్దం అవుతున్నారు. ఇక, ఏపీ లో కాంగ్రెస్ కొత్త గేమ్ మొదలు పెట్టింది. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగుతున్న వేళ.. జాతీయ స్థాయి లో బీజేపీ - ఆ పార్టీ మిత్రపక్షాల పై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ తీరు ఏపీలో భిన్నంగా ఉంది. ఇప్పుడు తాజాగా పార్టీ హైకమాండ్ వ్యూహం ఏంటనేది స్పష్టంగా కనిపిస్తోంది.

**మారుతున్న లెక్కలు.**

కాంగ్రెస్ నాయకత్వాన్ని ఎదిరించి సొంత పార్టీ ఏర్పాటు చేసుకొని జగన్ సీఎం అయ్యారు. నాటి నుంచి ఏపీలో కాంగ్రెస్ తిరిగి కోలుకోలేదు. మూడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క అసెంబ్లీ సీటు గెలవలేదు. కాంగ్రెస్ నుంచి వీడి జగన్ వద్దకు వెళ్లిన వారిని తిరిగి సొంత పార్టీలోకి తీసుకొచ్చేందుకు జగన్ తో ఉన్న వైరం రాజకీయంగా కలిసి వస్తుందనే ఉద్దేశంతో షర్మిల కు పీసీసీ చీఫ్ పగ్గాలు ఇచ్చారనే విశ్లేషణలు ఉన్నాయి. అయితే, షర్మిల ఆశించిన స్థాయిలో పార్టీ బలోపేతం చేయటం లో సక్సెస్ కావటం లేదనే అభిప్రాయం ఉంది. దేశ వ్యాప్తంగా ఎన్డీఏ పైన పోరాటం



చేస్తున్న కాంగ్రెస్ ఏపీలో భిన్నంగా వైసీపీని లక్ష్యంగా చేసుకుంటోంది. తాజాగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మాణికం ఠాగూర్ సైతం జగన్ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు.

**కాంగ్రెస్ టార్గెట్**

లిక్కర్ కేసు విచారణలో భాగంగా వస్తున్న ఆరోపణలను ప్రస్తావించారు. తాడేపల్లి, అమరావతిలో జగన్ నిధులు దాచి పెట్టారంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఏపీలో ఉన్న కాంగ్రెస్ సీనియర్లు మాత్రం నామ మాత్రంగానే వ్యవహరిస్తున్నారు. చింతా మోహన్ లాంటి వారు మినహా మిగిలిన కాంగ్రెస్ నేతలు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో, తమ పార్టీకి నష్టం చేసిన జగన్ ఏపీలో తమ టార్గెట్ అనే విధంగా కాంగ్రెస్ స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇలా వరుసగా కూటమి.. కాంగ్రెస్ తో పాటుగా మద్దతు దారుల నుంచి ముప్పేట దాడి ఎదుర్కొంటున్న జగన్.. పార్టీని ఎలా కాపాడుకుంటారు.. రానున్న రోజుల్లో ఎలాంటి కార్యాచరణతో ముందుకు వస్తారనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

**కీలక సమీకరణాలు.**

ఏపీలో 2024 ఎన్నికల వేళ కీలక అనూహ్య సమీకరణాలు తెర మీదకు వచ్చాయి. మూడు పార్టీల కూటమి వర్సస్ జగన్ అన్నట్లుగా ఎన్నికలు జరిగినా.. షర్మిల సైతం వైసీపీ ఓటమి కోసం తన వంతు పాత్ర పోషించారు. షర్మిల - సునీత జగన్ కు వ్యతిరేకంగా ప్రచారం చేసారు. ఎన్నికల్లో ఓడిన తరువాత సైతం కూటమి ప్రభుత్వం కంటే జగన్ పైనే షర్మిల ఎక్కువగా విమర్శలు చేస్తు న్నారు. దీంతో, కాంగ్రెస్ నేతలు సైతం షర్మిల తీరు పైన హైకమాండ్ కు ఫిర్యాదులు చేసారు. తన అన్న పైన కోపంతోనే షర్మిల పీసీసీ చీఫ్ గా కూటమి ప్రభుత్వం కంటే ఎక్కువగా జగన్ ను టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలే లేఖల్లో పేర్కొన్నారు. కాగా, జగన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వం వైఖరి స్పష్టం అవుతోంది.

# మృత్యువులా దూసుకువచ్చిన లారీ

### వాహనాలపై దూసుకు పోవడంతో ముగ్గురు మృతి



అనకాపలి**జూన్ 24 ప్రజావినికిడి:** మృత్యువులా దూసుకువచ్చిన ఓ లారీ ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. ఈ ప్రమాదంలో 16 మందికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ జాతీయ రహదారిపై లంకెలపాలెం కూడలి వద్ద సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం స్థానికులు, వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. కూడలి వద్ద సిగ్నల్ పడడంతో వాహనాలు ఆగి ఉన్న సమయంలో గాజువాక నుంచి అనకాపల్లి వైపు ఓ లారీ అమితవేగంతో వచ్చి ముందు ఆగి ఉన్న మూడు కార్లు, 10 వరకు ద్విచక్రహనాలను ఢీకొడుతూ దూసుకుపోయింది. అదే సమయంలో పరవాడ వైపు వెళు న్న కంటెయినర్ లారీని ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో అనకాపల్లి మండలం రేబాకకు చెందిన పచ్చికూర గాంధీ (52), అనకాపల్లిలోని రింగురోడ్డు ప్రాంతానికి చెందిన కొణతాల అచ్చయ్యనాయుడు (55), విశాఖపట్నం జిల్లా అగనంపూడికి చెందిన యర్రప్పడు (30) మృతిచెందారు. గాయపడిన ఏడుగురు అనకాపల్లి ఆసుపత్రిలో, మరో తొమ్మిదిమంది అగనంపూడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అంతరిక్ష యాత్రకు ఎంపికైన తెలుగు అమ్మాయి






పాలకొల్లు **జూన్ 24 ప్రజావినికిడి:**
ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన దంగేటి జాహ్నవి అంతరిక్షం లోకి వెళ్లే అరుదైన అవకాశాన్ని దక్కించుకుంది. 23 ఏళ్ల జాహ్నవి 2029లో స్పేస్లోకి వెళ్లేందుకు అర్హత సాధించారు. యునైటెడ్ స్టేట్స్ కు చెందిన టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ (%ూ×%) చేపట్టే టైటాన్ స్పేస్ మిషన్ కోసం ఓ వ్యోమగామిగా ఆమె ఎంపికయ్యారు. ఈ యాత్రలో భాగంగా జాహ్నవి అంతరిక్షంలో 5 గంటలపాటు ఉండనున్నారు. ఇందుకోసం ఆమెకు పలు దేశాల్లో ట్రైనింగ్ ఇస్తారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో టెక్కీ

### పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో బురిడీ

### రెండు లక్షలకు పైగా లాగేసిన కేటుగాళ్లు

తిరుపతి, **జూన్ 24 ప్రజావినికిడి:**సైబర్ నేరగాళ్లు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. పోలీసులు ప్రజల్లో అవగాహన పెంచుతూ అప్రమత్తం చేస్తున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల వలకు చిక్కుతున్నవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. తిరుపతిలో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీగా సొమ్ము పోగొట్టుకున్నాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తిరుపతి రురల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వర్క్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ఇంటి నుంచే పని చేస్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి రూ. 2 లక్షల 18 వేలు పోగొట్టుకున్నాడు. మొదట పార్ట్ టైం జాబ్ అంటూ బాధితుడికి వాట్సాప్ లో మెసేజ్ చేశారు కేటుగాళ్లు. కొన్ని లింకులు పంపి వాటికి రేటింగ్ ఇస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మించారు.అలా కొంత డబ్బులు ఇచ్చి తర్వాత పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయంటూ ఆశ చూపారు కేటుగాళ్ళు. సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మిన బాధితుడు అకౌంట్లో ఉన్న రూ. 2 లక్షల 18 వెలను పంపాడు. ఆ తర్వాత ఎంతసేపటికి తన సొమ్ము తిరిగి ఇవ్వకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పార్ట్ టైం జాబ్స్ అంటూ వచ్చే మెసేజ్ లను నమ్మి మోసపోవద్దని సూచిస్తున్నారు పోలీసులు.

# రాష్ట్ర చరిత్రలోనే రికార్డు..

### షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్

### చించోడ్ రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం..

### రైతు భరోసాతో షాద్ నగర్ నియోజకవర్గంలో గ్రామాల్లో పండుగ వాతావరణం..

### వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామంలో రైతు వేదిక వద్ద జరిగిన రైతు సంబరాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ఆలకించారు.ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ పార్థసారథి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం,మహబూబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ, ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినట్లుగానే 9 రోజుల్లో రెతుభరోసా నగదు బదిలీ పూర్తిచేశామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు.రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు.కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు.రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగా ఈ సీజన్ మొదలు కాగానే ఎకరాకు గతంలో రూ. 10 వేలుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండువేలు జోడించి..రూ.12 వేలు ఇవ్వడం జరిగిందనీ 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోందని అన్నారు. వ్యవసాయం యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇంత తక్కువ కాలంలో రైతు భరోసాను పూర్తిగా వేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో 23,733 మందికి 179 కోట్ల 23 లక్షలు ఋణమఫీ అయ్యిందని తెలిపారు. అలాగే రైతు భీమా 254 మంది దరఖాస్తు చేసుకోగా 226 మందికి 11 కోట్ల 30 లక్షలు లబ్ధి పొందారని తెలిపారు. 28 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయనీ షాద్ నగర్ నియోజక వర్గంలో 78 కోట్ల 42 లక్షల 22 వేల 1931 రూపాయలు

69 వేల 687 మంది రైతులకు రైతు భరోసా వచ్చిందనీ ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో చించోడు కాంగ్రెస్ నాయకులు బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తన దుకాణాలపై పటిష్ట నిఘా

### -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు



భూపాలపల్లి/**జూన్ 24 ప్రజావినికిడి:**
ఎరువులు, విత్తన దుకాణాలపై పటిష్ట నిఘా ఉంచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు నియంత్రణ, టిబి ముక్త్ భారత్, వైద్య కళాశాల లు నిర్వహణ, భూ భారతి, ఎరువులు, విత్తనాలు లభ్యత తదితర అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులతో అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.34 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి లబ్ది దారులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేశామని వాటిలో లక్షకు పైగా ఇండ్లు గ్రౌండింగ్ జరిగినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని శాఖల అదికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

వన మహోత్సవంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి పట్టణంలో 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు.

పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలని సూచించారు.రైతులకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచాలని తెలిపారు.ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మన రాష్ట్రానికి లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.

వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే పండ్ల మొక్కల పెంపకం చేపట్టాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను



ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్ష పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.

రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల దుకాణాలలో కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ఈ సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.

ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున బాగస్వాములను చేయాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని తీసుకెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో పెద్ద మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ లో నాటాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన 48651 దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని అన్నారు. దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆ విధముగా కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేయాలని తెలిపారు. టిబి ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్ పెంచాలని, అనుమానిసతులకు ఎక్స రే లు తీసి లక్షణాలు బయట పడితే తక్షణం చికిత్సలు అందచేయాలని వైద్యులకు సూచించారు. సంప్రదాయ పంటలకు బదులుగా పామాయిల్ సాగు చేపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఉద్యాన వన శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ నరేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఉద్యానవన శాకాధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఆర్డిఓ రవి తదితరులు. పాల్గొన్నారు.








# సెంచరీతో చెలరేగిన తిలక్ వర్మ

టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ సెంచరీతో చెలరేగాడు. హాంప్‌షైర్ తరఫున కౌంటీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన తిలక్ వర్మ.. ఎస్సెక్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శతకాన్ని అందుకున్నాడు. 239 బంతుల్లో మూడెంకల స్కోర్ అందుకొని కెరీర్‌లో ఆరో ఫస్ట్ క్లాస్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. సెంచరీ పూర్తయిన వెంటనే సిమన్ హార్మర్ బౌలింగ్‌లో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ దూకుడుగా కాకుండా అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ చేశాడు. చాలా ఓపికగా ఆడాడు. క్రీజులోకి వచ్చి రావడంతోనే హ్యాట్రిక్ బాల్ ఫేజ్ చేసిన తిలక్ వర్మ.. కండిషన్స్ గౌరవిస్తూ ఆచితూచి ఆడాడు. మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించిన తిలక్ వర్మ.. నాలుగో వికెట్‌కు 68, ఐదో వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. తిలక్ సూపర్ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో హాంప్‌షైర్ భారీ స్కోర్ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే 393 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్సెక్స్ 296 పరుగులు చేసింది. భారత్ తరఫున ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడిన తిలక్ వర్మ.. టెస్ట్ ఫార్మాట్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు.భారత్ తరఫున 4 వన్డేలతో పాటు 25 టీ20లు ఆడిన తిలక్.. ఇప్పటి వరకు 18 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్ట్ క్రికెట్ తన ఫేవరేట్ ఫార్మాట్ అని తిలక్ వర్మ తెలిపాడు. సెంచరీ అనంతరం హాంప్‌షైర్ క్రికెట్ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడాడు. టెస్ట్ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపాడు. ‘టీ20ల్లో మూడో ర్యాంక్ సాధించడంతో అందరూ నేను టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అనుకుంటున్నారు. కానీ నేను మంచి టెస్ట్ బ్యాటర్‌ని. ఈ విషయాన్ని చాలా రోజులుగా చెబుతున్నా. శరీరానికి దగ్గరగా ఆడటం నాకు చాలా ఇష్టం. ఇలా ఆడటం సవాల్‌గా ఉంటుంది.’అని తిలక్ వర్మ తెలిపాడు. హాంప్‌షైర్ తరఫున అతను నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నాడు.

# తేలిపోయిన భారత బౌలర్లు

## డకెట్ శతకం.. క్రాలే, రూట్ అర్ధసెంచరీలు తొలి టెస్టులో గిల్ సేన ఓటమి

లీడ్స్: తమ టెస్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ నుంచి ఐదు శతకాలు నమోదైనా ఫలితం లేకపోయింది. తొలి నాలుగు రోజులు భారత్ చేతిలోనే ఉన్న మ్యాచ్‌ను చివరి రోజు ఇంగ్లండ్ అద్భుత బ్యాటింగ్‌తో లాగేసుకుంది. 371 పరుగుల ఛేదన కోసం బరిలోకి దిగిన స్టోక్స్ సేన 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే ఐదు టెస్టుల సిరీసలో 1-0తో ముందంజ వేసింది. ఓపెనర్ డకెట్ (170 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్‌తో 149) శతకానికి క్రాలే (65), రూట్ (53 నాటౌట్) అర్ధసెంచరీలు తోడు కావడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 82 ఓవర్లలో 373/5 స్కోరుతో నెగ్గింది. జేమీ స్మిత్ (44 నాటౌట్), స్టోక్స్ (33) సహకారం అందించారు. శార్దూల్, ప్రసిద్ధ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. మంగళవారం ఒక్క రోజే ఆతిథ్య జట్టు తమకు కావాల్సిన 350 పరుగులను రాబట్టడం విశేషం. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471, రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.



చెమటోడ్చారు..: 21/0 ఓవర్‌నైట్ స్కోరుతో 371 పరుగుల ఛేదన ఆరంభించిన ఇంగ్లండ్ ఓపెనర్లు డకెట్, క్రాలే భారత బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. తొలి గంట కాస్తఆచితూచి ఆడినా ఆ తర్వాత చెలరేగారు. ముఖ్యంగా డకెట్ దూకుడుగా కనిపించాడు. పేసర్ బుమ్రా మినహా సిరాజ్, ప్రసిద్ధ్, శార్దూల్ లయను అందుకోలేకపోయారు. అటు ఓపెనర్లు బుమ్రాను జాగ్రత్తగా ఆడేస్తూ మిగతా పేసర్ల ఓవర్లలో బౌండరీలతో స్కోరును పెంచారు. దీంతో తొలి సెషన్‌లో వికెట్ కోల్పోకుండా 96 పరుగులు సాధించింది.%డకెట్ శతకం: లంచ్ బ్రేక్ తర్వాత ఇంగ్లండ్ స్కోరులో మరింత వేగం పెరిగింది. అటు భారత్ సైతం నాలుగు వికెట్లు తీయగలిగింది. డకెట్ చకచకా ఫోర్లు బాదేస్తూ సెంచరీ వైపు సాగాడు. అయితే తను 97 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇచ్చిన క్యాచ్‌ను జైస్వాల్ వదిలేశాడు. ఈ టెస్టులో అతడు క్యాచ్‌లు వదిలేయం ఇది నాలుగోసారి. ఆ వెంటనే ఫోర్‌తో డకెట్ కెరీర్‌లో ఆరో శతకం పూర్తి చేశాడు. ఇక 41వ ఓవర్ సమయంలో వర్షం వల్ల 20 నిమిషాలపాటు అంతరాయం కలిగింది. ఆ తర్వాత భారత్ ఎదురుచూపులు ఫలించాయి. దాదాపు మూడు సెషన్ల పాటు విసిగించిన ఓపెనింగ్ జోడీని పేసర్ ప్రసిద్ధ్ విడదీశాడు. చక్కటి అవుట్ స్వింగర్‌తో క్రాలేను అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 188 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ప్రసిద్ధ్ తన తర్వాతి ఓవర్‌లోనే పోప్ (8)ను బౌల్డ్ చేసి రిలీఫనిచ్చాడు. అటు డకెట్ మాత్రం ఎదురుదాడి సాగిస్తూ ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లు, జడేజా ఓవర్‌లో సిక్సర్‌తో ధాటిని చూపాడు. కానీ 55వ ఓవర్‌లో డకెట్, బ్రూక్ (0)లను వరుస బంతుల్లో వెనక్కి పంపిన శార్దూల్ గట్టి ఝలక్ ఇచ్చాడు. 59వ ఓవర్‌లో వర్షం రెండోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు టీ బ్రేక్‌ను ప్రకటించారు. అప్పటికి ఇంగ్లండ్ విజయానికి 102 పరుగుల దూరంలో ఉంది.

ధనాధన్ ఆటతో: ఆసక్తికరంగా ఆరంభమైన చివరి సెషన్‌లో రూట్-స్టోక్స్ జోడీ అడపాదడపా బౌండరీలతో లక్ష్యం వైపు సాగింది. అటు ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లతో ఆకట్టుకున్న స్టోక్స్ ఐదో వికెట్‌కు 49 పరుగులు జోడించి జడేజాకు చిక్కాడు. ఇక ఆ తర్వాత రూట్‌కు జత కలిసిన జేమీ స్మిత్ ధనాధన్ ఆటతీరుతో విజయాన్ని ఖాయం చేశాడు. కొత్త బంతిని తీసుకున్నాక మరింత చెలరేగిన తను 82వ ఓవర్‌లో 4,6,6తో 18 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించాడు.

# బుమ్రా కంటే షమీనే బెస్ట్ బౌలర్

### టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్లతో సత్తా చాటాడు. మిగతా బౌలర్లంతా విఫలమైన ఫ్లాట్ వికెట్‌పై వైవిధ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే బుమ్రా టీమిండియా కోహినూర్ అని ఒకరంటే.. వరల్డ్ బెస్ట్ పేసరని మరొకరు ప్రశంసించారు. భారత దిగ్గజ పేసర్ కపిల్ దేవ్ కంటే కూడా బుమ్రా అత్యుత్తమ పేసర్ అని కొనియాడారు. కానీ టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేశాడు.బుమ్రాలో ప్రత్యేకమైన బౌలింగ్ నైపుణ్యం ఉన్నప్పటికీ.. సీమ్ పొజిషన్ విషయంలో మహమ్మద్ షమీనే అత్యుత్తమమని చెప్పాడు. షమీ సీమ్ పొజిషన్‌కు బుమ్రా దగ్గరకు కూడా రాలేడని తెలిపాడు. కానీ షమీ లేజీ బౌలరని, ఫిట్‌నెస్‌ను కాపాడుకోలేక జట్టుకు దూరమయ్యాడని అభిప్రాయపడ్డాడు. మహమ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు పడగొట్టాడు. సీమ్ పొజిషన్‌తో పాటు రివర్స్ స్వింగ్‌ను షమీ అద్భుతంగా రాబడుతాడని చెప్పాడు. ‘బుమ్రా ప్రతిభావంతుడు. ప్రత్యేకమైన బౌలర్. కానీ సీమ్ పొజిషన్ విజయానికి వస్తే.. భారత్‌లో షమీని అధిగమించే బౌలర్ లేడు. కానీ షమీ కాస్త లేజీ. ఫిట్‌నెస్‌పై అతను మరింత ఫోకస్ పెట్టాలి. ఇదే విషయాన్ని ఒకసారి నేను అతనికి చెప్పాను. మరింత వేగంగా బౌలింగ్ చేసేందుకు ఫిట్‌గా మారాలని సూచించాను. ఇప్పటికే తాను వేగంగా బౌలింగ్ చేస్తున్నానని సమాధానం చెప్పాడు. షమీ రివర్స్ స్వింగ్‌ను కూడా అద్భుతంగా రాబడుతాడు.’ అని చతేశ్వర్ పుజారా చెప్పుకొచ్చాడు.2023 వన్డే ప్రపంచకప్ తర్వాత గాయంతో జట్టుకు దూరమైన మహమ్మద్ షమీ 14 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో షమీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున దారుణంగా విఫలమయ్యాడు. టెస్ట్ మ్యాచ్‌లకు కావాల్సిన ఫిట్‌నెస్‌ను షమీ సాధించలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్ పర్యటనకు షమీని బీసీసీఐ ఎంపిక చేయలేదు. జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలు ఈ పర్యటనకు ఎంపికయ్యారు. కానీ బుమ్రాకు అండగా మరో ఎండ్‌లో రాణించలేకపోతున్నారు.

# టీమిండియా అరుదైన ఘనత



ఇంగ్లాండ్‌లో లీడ్స్ వేదికగా జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సోమవారం నాలుగో రోజు ఆటలో టీమిండియా అరుదైన ఘనతను సాధించింది. 93 ఏళ్ల భారత టెస్టు చరిత్రలో గిల్ నాయకత్వంలోని జట్టు కొత్త మైలు రాయిని అధిగమించింది. భారత జట్టు 1932లో టెస్టు క్రికెట్ ఆడటం ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 93 సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో టీమిండియా మొత్తం 591 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. కానీ, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు భారత బ్యాటర్లు శతకాలు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఇప్పుడు, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆ చరిత్ర తిరగరాశారు. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌పై జరుగుతున్న తొలి టెస్టులో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో ఆ ఘనతను సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (101), శుభ్‌మన్ గిల్ (147), రిషభ్ పంత్ (134) సెంచరీలు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ (137), పంత్ మళ్లీ 118 పరుగులు బాదేశారు. ఇలా ఒకే టెస్టు మ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్లు శతకాలు చేయడం భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి. కాగా, లీడ్స్‌లో జరుగుతున్న టెస్ట్ గిల్‌కు కెప్టెన్‌గా తొలి మ్యాచ్. ఈ మ్యాచ్ గిల్‌కి కెప్టెన్‌గా కలిసి వచ్చి తొలి ఇన్నింగ్స్‌లోనే శతకం కొట్టాడు. అంతేకాకుండా ఐదుగురు సెంచరీలు కొట్టడం ద్వారా తన నాయకత్వంలో జట్టు చరిత్రను సృష్టించింది.మరోవైపు రిషభ్ పంత్ కూడా ఈ మ్యాచ్‌లో మరో అరుదైన రికార్డు సాధించాడు. టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకం బాదిన రెండో వికెట్ కీపర్‌గా గుర్తింపు పొందాడు. అంతేకాకుండా, విదేశాల్లో ఈ ఘనత సాధించిన తొలి వికెట్ కీపర్ కూడా పంతే కావడం విశేషం. లీడ్స్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌కు 371 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ వికెట్ కోల్పోకుండా 21 పరుగులు దక్కించుకుంది. ఈ మ్యాచ్ గెలవాలంటే ఇంగ్లాండ్ 350 పరుగులు చేయాల్సి ఉంది. అయితే ఇంగ్లీష్ టీమ్ ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అంత సులువు కాదని గత గణాంకాలు చెబుతున్నాయి. గత 77 ఏళ్లలో లీడ్స్‌లో 371 పరుగుల లక్ష్యాన్ని ఛేధించిన టీమ్ ఏదీ లేదు. ఒకవేళ ఇంగ్లాండ్ జట్టు గెలిస్తే మాత్రం 77 ఏళ్ల చరిత్రను తిరిగి రాసినట్లే అవుతుంది.



# ఒలింపిక్ స్వర్ణానికి రూ 6 కోట్లు

### రాష్ట్ర విజేతలకిచ్చే ప్రోత్సాహకాలు భారీగా పెంపు

తెలంగాణ ప్రభుత్వ కొత్త క్రీడా పాలసీలో నగదు ప్రోత్సాహకాలను భారీగా పెంచారు. గతంలో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధిస్తే ఇచ్చే రూ.2 కోట్లను తాజా పాలసీలో రూ.6 కోట్లకు, ఆసియా క్రీడల్లో పసిడి పతకం గెలిస్తే ఇచ్చే రూ.30 లక్షలను రూ.3 కోట్లకు గణనీయంగా పెంచారు. ఇకపై ఒలింపిక్స్‌లో రజతానికి రూ.4 కోట్లు, కాంస్యానికి రూ.2 కోట్లు, ఆసియా క్రీడల్లో రజతానికి రూ. కోటిన్నర, కాంస్యానికి రూ.75 లక్షలు ఇవ్వనున్నారు. కామన్వెల్త్ క్రీడలకు గతంలో స్వర్ణానికి రూ.25 లక్షలు ఉండగా, తాజాగా రూ. కోటిన్నరకు పెంచారు. రజతానికి రూ.75 లక్షలు, కాంస్యానికి రూ.50 లక్షలు అందిస్తారు. సాధారణ క్రీడాకారులతో సమానంగా ఎలాంటి వ్యత్యాసం లేకుండా పారా అథ్లెట్లకు కూడా ఇవే నగదు బహుమతులను అందించనున్నామని శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి చెప్పారు. అంతర్జాతీయ పోటీల్లో నిలకడగా రాణిస్తున్న క్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఆర్థిక, శిక్షణ పరంగా సహాయం అందించేందుకు కాంపిటేటివ్ అండ్ హైపెర్ఫామెన్స్ స్పోర్ట్స్ బోర్డును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# రింకూ సింగ్ వివాహం వాయిదా!



భారత క్రికెటర్ రింకు సింగ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌ల పెళ్లి వాయిదా పడింది. మొదట వీరిద్దరూ నవంబర్‌లో పెళ్లి చేసుకోవాలని భావించారు. ఇటీవల ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. ఒక మీడియా నివేదిక ప్రకారం, నవంబర్ నెలలో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లి తేదీని మార్చుతున్నారు. ఈ నెలలో లక్నోలో రింకు, ప్రియాల నిశ్చితార్థం జరిగింది, ఇక్కడ వారి రిసెప్షన్‌లో చాలా మంది ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో %ఖూ% మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, రాజ్యసభ ఎంపీగా ఉన్న జయా బచ్చన్ కూడా ఉన్నారు. ఇప్పుడు అమర్ ఉజాలాలో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, నవంబర్‌లో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లిని వాయిదా వేశారు. అమర్ ఉజాలా ప్రకారం, రింకు సింగ్- ప్రియా సరోజ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పుడు పెళ్లి ఫిబ్రవరి 2026లో జరుగుతుందని, పెళ్లి కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మొదట అనుకున్న ప్రకారం నవంబర్ 19న వివాహ వేడుకల కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను కుటుంబం బుక్ చేసిందని పేర్కొంది. అయితే, రింకు నవంబర్ నెలలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కనుక రెండు కుటుంబాలు పెళ్లి తేదీని మార్చవలసి వచ్చింది. తాజ్ హోటల్‌ను ఇప్పుడు ఫిబ్రవరి కోసం మళ్లీ బుక్ చేశారని, అయితే తేదీ ఇంకా వెల్లడి కాలేదని కూడా తెలిసింది. జూన్ 8న రింకు సింగ్, ప్రియా సింగ్‌ల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నిశ్చితార్థం తర్వాత, రింకు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ షేర్ చేస్తూ, తాను చాలా కాలంగా ఈ క్షణం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పాడు. రింకు కొంతకాలం క్రితం %గూూ% 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మరోవైపు, ప్రియా సరోజ్ ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ సీటు నుండి మఛిలీషహర్ నుండి ఎంపీగా ఉన్నారు. ప్రియా తండ్రి తుఫానీ సరోజ్ కూడా సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులలో ఒకరు.

# గోల్డెన్ స్పైక్ విజేత చోప్రా



ఓస్ట్రావా (చెక్ రిపబ్లిక్): డైమండ్ లీగ్ నెగ్గిన జోరుమీదున్న వరల్డ్ చాంపియన్ నీరజ్ చోప్రా వరుసగా రెండో టైటిల్‌ను సొంతం చేసుకొన్నాడు. మంగళవారం జరిగిన ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ ఈవెంట్‌లో జావెలిన్‌ను మూడో త్రోలో 85.29 మీటర్ల దూరం విసిరిన నీరజ్ అగ్రస్థానంలో నిలిచాడు. ఈ టైటిల్ నెగ్గడం చోప్రాకిదే తొలిసారి. మొత్తం 9 మంది టాప్ అథ్లెట్లు పోటీపడ్డ ఈ మెగా ఈవెంట్‌లో దక్షిణాఫ్రికా త్రోయర్ డా స్మిత్ (84.12 మీ.) రెండో స్థానంలో, గ్రెనడాకు చెందిన అండర్సన్ పీటర్స్ (83.63 మీ.) మూడో స్థానంలో నిలిచారు.

# చైతూ 25వ సినిమా..
# హిట్ కాంబో రిపీట్




అక్కినేని నాగ చైతన్య తన కెరీర్‌లో మైలురాయి సినిమాకు సిద్ధమవుతున్నారు. ఆయన 25వ చిత్రానికి సంబంధించిన వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. గతంలో నాగ చైతన్య, సమంత జంటగా 'మజిలీ' వంటి హిట్ చిత్రాన్ని అందించిన దర్శకుడు శివ నిర్వాణ ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని సమాచారం. నిర్మాణ సంస్థ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లే పనుల్లో నిమగ్నమై ఉందని, దర్శకుడు శివ నిర్వాణ ప్రస్తుతం సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారని తెలిసింది. 'మజిలీ' తర్వాత నాగ చైతన్య, శివ నిర్వాణ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

ఈ చిత్రాన్ని హృద్యమైన, భావోద్వేగభరితమైన యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఈ ఏడాది చివరి నాటికి సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించాలని దర్శక నిర్మాతలు యోచిస్తున్నారు. నాగ చైతన్య కెరీర్‌లో 25వ సినిమా కావడం, విజయవంతమైన కాంబినేషన్ పునరావృతం అవుతుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ప్రేమలో మునిగితే, తికమక ఖాయం



గత కొన్నాళ్లుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, త్రిష కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్నాయి. విజయ్, త్రిష ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారని పుకార్లు బాగా వస్తున్నాయి. ఆ పుకార్లకు తగ్గట్టుగానే త్రిష రీసెంట్ గా విజయ్ పుట్టినరోజున ఇద్దరూ కలిసి దిగిన ఓ స్పెషల్ ఫోటోను షేర్ చేస్తూ దానికి హగ్ ఎమోజీని జోడించి మరీ అతనికి విషెస్ తెలిపింది. అక్కడితో అయిపోలేదు. త్రిష షేర్ చేసిన ఆ ఫోటోకు ఆమె తల్లి కూడా లవ్ సింబల్స్ ను యాడ్ చేసి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టింది. దీంతో త్రిష, విజయ్ మధ్య ప్రేమ నడుస్తుందని అందరూ ఫిక్సై పోయారు. గత కొన్నాళ్లుగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని పలుమార్లు మీడియాలో వార్తలొచ్చినప్పటికీ ఈ విషయంపై వారిద్దరూ ఎప్పుడూ ఖండించకపోవడం గమనార్హం.అయితే ఈ రూమర్లపై ఇప్పుడు త్రిష ఇన్‌డైరెక్ట్ గా రెస్పాండ్ అయింది. ఇన్‌స్టాలో త్రిష ప్రేమపై ఓ ఓ స్టోరీ పెట్టగా ఇప్పుడు ఆ స్టోరీ హాట్ టాపిక్ గా మారింది. ప్రేమలో మునిగిపోతే, అది మిగిలిన అందరినీ తికమకకు గురిచేస్తుందని ఆ స్టోరీలో త్రిష పోస్ట్ చేసింది. త్రిష, విజయ్ ప్రేమలో ఉన్నారని వార్తలు ఎక్కువవుతున్న నేపథ్యంలోనే త్రిష ఈ స్టోరీ పెట్టిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే త్రిష, విజయ్ లవ్ లో ఉన్నారనే వార్తలు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. ఎప్పట్నుంచో ఈ గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ కలిసి ప్రయాణించడం, హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా ఆ వార్తలకు ఆజ్యం పోశాయి. త్రిష, విజయ్ కలిసి మొదటిసారిగా 2004లో గిల్లీ అనే సినిమాలో నటించగా, ఆ తర్వాత 2006లో ఆది అనే సినిమా చేశారు. రీసెంట్ గా లియో సినిమా చేయగా, గతేడాది విజయ్ నటించిన గోట్ సినిమాలో కూడా త్రిష స్పెషల్ సాంగ్ చేసింది. తన ఇన్నేళ్ల కెరీర్లో ఎప్పుడూ చేయని స్పెషల్ సాంగ్ కూడా త్రిష విజయ్ కోసమే చేసిందని వార్తలొచ్చిన సంగతి తెలిసిందే.

# వెంకీ 365 రోజులు.. 4 సినిమాలు



సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకున్న విక్టరీ వెంకటేష్, రీసెంట్ గానే రానా నాయుడు వెబ్‌సిరీస్ సీజన్2తో ప్రేక్షకులను పలకరించాడు. మొదటి సీజన్ తో వెంకీ ఇమేజ్ కు జరిగిన డ్యామేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఈ సీజన్ ను మరింత జాగ్రత్తగా తెరకెక్కించారు. రానా నాయుడు2 తో ఆడియన్స్ ను అలరించిన వెంకీ ఇప్పుడు యంగ్ హీరోలకు పోటీగా సినిమాలను లైన్ లో పెట్టాడు. ప్రస్తుతం వెంకీ చేతిలో ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. అయితే వెంకీ చేతిలో ఉన్న ఈ నాలుగు సినిమాలు సంవత్సరం కాలంలో రానుండటం విశేషం. వాటిలో ముందుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న మెగా157 రానుంది. 2026 సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాలో వెంకటేష్ క్యామియో చేయనున్నాడని తెలిసిందే. ఈ మూవీ కోసం వెంకీ ఏకంగా మూడు నుంచి నాలుగు వారాల కాల్షీట్స్ కూడా ఇచ్చాడని సమాచారం.మెగా157 తర్వాత అందరూ ఎంతగానో వెయిట్ చేస్తున్న త్రివిక్రమ్- వెంకటేష్ కలయికలో రూపొందే సినిమా రిలీజ్ కానుంది. త్వరలో షూటింగ్ మొదలుకానున్న ఈ సినిమా 2026 సమ్మర్ లో రిలీజ్ కానున్నట్టు తెలుస్తోంది. గతంలో వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు రైటర్ గా వర్క్ చేసిన త్రివిక్రమ్, డైరెక్టర్ గా మారాక వెంకీతో కలిసి ఒక్క సినిమా కూడా చేయలేదని అందరూ భావించగా, ఇన్నాళ్లకి వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా రానుండటంతో ఈ మూవీపై అందరికీ మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

దీంతో పాటూ వెంకటేష్ దృశ్యం ఫ్రాంచైజ్ లో భాగంగా రానున్న దృశ్యం3ను కూడా నెక్ట్స్ ఇయర్ లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడని తెలుస్తోంది. దృశ్యం, దృశ్యం2 ఒరిజినల్ వెర్షన్ మలయాళంలో తెరకెక్కగా, ఆ సినిమాలను వెంకీ తెలుగులో రీమేక్ చేశాడు. ఇప్పుడు మలయాళంలో దృశ్యం3 తెరకెక్కుతుంది. అదే సినిమాను వెంకీ తెలుగులో చేయనుండగా, దృశ్యం3 నెక్ట్స్ ఇయర్ అక్టోబర్ లో రిలీజయ్యే అవకాశముంది.

# దీపిక, మృణాల్, జాన్వీ ఒకే ఫ్రేమ్ లోనా?

ఐకాన్ స్టార్- అట్లీ సినిమాలో హీరోయిన్లు ఫైనల్ అయ్యారా? ముగ్గురు భామల ఎంపిక ప్రక్రియ పూర్త యిందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. బన్నీ 22వ చిత్రం ముంబైలో అధికారికంగా ప్రారంభ మైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ మొదలైందా? లేదా? అన్నది ఇంకా ఎలాంటి సమాచారం లేదు. అలాగే సిని మాలో హీరోయిన్లు ఎవరు ఎంపికయ్యారు? అన్నది కూడా రివీల్ చేయలేదు. అధికారి కంగా దీపికా పదు కొణే ఎంట్రీ ఒక్కటే ఖరారైంది.

మరో ఇద్దరు నాయికలకు కథలో అవకాశం ఉండటంతో ఛాలా మంది భామల పేర్లే తెరపైకి వస్తున్నాయి. జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే ఇలా కొంత మంది పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే? మరో ఇద్దరు నాయిల్ని కూడా మేకర్స్ ఖరారు చేసినట్లు తెలిసింది. మృణాల్ ఠాకూర్ ని సెకెండ్ లీడ్ కి, థర్డ్ లీడ్ లో జాన్వీ కపూర్ ని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది.

అట్లీ ఇద్దరిపై టెస్ట్ షూట్ నిర్వహించి ఎంపిక చేసాడుట. ఇదే నిజమైతే తెరంతా అందాల జాతరే. దీపిక, మృణాల్, జాన్వీ కపూర్ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఆ రచ్చ ఎలా ఉంటుందో ఊహకే అందదు. ఇంత వరకూ ఈ త్రయం కలిసి నటించింది లేదు. వీళ్లిద్దరికంటే దీపిక సీనియర్. స్టార్ డమ్ పరంగానూ తిరుగులేని నాయిక. కానీ పెర్ఫార్మెన్స్ లో మాత్రం మృణాల్ కి పోటీ కాదు. నటిగా మృణాల్ కే ఎక్కువ మార్కులు పడతాయి. జాన్వీ కపూర్ తో పోలికి చేసినా? అదే పరిస్థితి. అందుకే మృణాల్ ని సెకెండ్ లీడ్ లో పెట్టినట్లు తెలు స్తోంది. కానీ క్రేజ్ పరంగా చూస్తే జాన్వీ కపూర్ కంటే ఓ మెట్టు కిందనే ఉంటుంది మృణాల్. మరి ఈ సినిమాలో ఈ ముగ్గుర్నీ అట్లీ ఎలా బ్యాలెన్స్ చేస్తాడు? అన్నది చూడాలి. హీరోయిన్లను అందంగా చూపిం చడంలో అట్లీ ఎక్స్ పర్ట్ కాదు. హీరోయిన్ల పాత్రలకు స్కోప్ పర్వాలేదు. మరీ పాటలకే పరిమితం చేయడం.



# కీలక సన్నివేశాల చిత్రీకరణలో..




మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తోంది. కాగా ఇటీవలే ముస్సోరీలో రెండవ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడవ షెడ్యూల్ ను సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో చిరు,- నయనతారలపై కీలక సన్నివేశాలను షూట్ చేస్తారట. ఈ చిత్రంలో కేథరీన్, మాస్టర్ రేవంత్, ఇతరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానుంది. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని ఈ మూవీ కథ తనకు నచ్చిందని చెప్పారు. అన్నట్టు, అనిల్ రావిపూడి చెప్పిన సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ.. "సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుకున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది"అని అన్నారు. ఇక సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# అమ్మ ఆరోగ్యం చాలా బాగుంది

### అంజనాదేవి ఆరోగ్యంపై వదంతులు..

### వదంతులను ఖండించిన తనయుడు నాగబాబు



మెగాస్టార్ చిరంజీవి మాతృమూర్తి అంజనాదేవి ఆరోగ్యంపై మంగళవారం ఉదయం నుంచి కొన్ని వదంతులు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఆమె అనారోగ్యానికి గురయ్యారని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాబినెట్ మీటింగ్ మధ్యలోనే వెళ్లిపోయారని వార్తలు రావడంతో అభిమానులు, శ్రేయోభిలాషులలో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో, ప్రముఖ నటుడు, నిర్మాత నాగబాబు ఈ అంశంపై స్పందించారు. తన తల్లి అనారోగ్యంపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు.

మంగళవారం ఉదయం కొందరు సామాజిక మాధ్యమం యూజర్లు అంజనాదేవి ఆరోగ్యం బాగోలేదని, ఆమె ఆసుపత్రిలో చేరారని తప్పుడు ప్రచారం చేశారు. 'చిరంజీవి తల్లికి అస్వస్థత', 'చిరంజీవి తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు' అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాగబాబు స్పందించారు.

"మా అమ్మ అంజనాదేవి గారి ఆరోగ్యం చాలా బాగుంది. ఆమె అనారోగ్యంతో ఉన్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. దయచేసి ఇలాంటి నిరాధారమైన వదంతులను నమ్మవద్దు" అని నాగబాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో నిర్ధారించుకోకుండా వార్తలు ప్రచారం చేయవద్దని పలువురు నెటిజన్లు కూడా కామెంట్లు చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613